
# —చిన్నారి చిలిపి చేష్టలు




## ప్రహ్లాదుడి పంతం

మా పసివాడి పేరు ప్రహ్లాద్. వాడికి ఏమిటో చిన్నతనం నుంచి అభిమానం జాస్తి. వాడి మనసుకు ఏమాత్రం కష్టం కలిగినా యిట్టే బాధపడి పోతాడు. ఎవరితో నూ మాటాడడు. ఆపూట ఇక అన్నం తిననని మంకుపట్టు పట్టి కూచుంటాడు.

ఓ రోజున వాళ్ళ నాన్నగారికి కోపం వచ్చి కసురు కున్నారు. అంతే! వాడు భీష్మించుకు కున్నాడు. అన్నం తిననని అలిగి కూర్చున్నాడు. ఆరోజు వాడికి యిష్టమైన 'కోఫ్తా' కూర వండింది వాళ్ళ నాయనమ్మ. మనసు ఉండ బట్టలేక ఇంటిల్లిపాదిమీ వెళ్ళి అన్నం తినమంటూ బ్రతిమి లాడాము. వాడు ససేమిరా అన్నాడు. వాళ్ళ నాన్నగారికి కోపంవచ్చి "ఆకలేస్తే వాడే తింటాడు. అన్నం పెట్టమని అడిగేవరకూ ఎవ్వరూ భోజనం పెట్టవద్దు." అంటూ నిజంగానే హుకుం జారీ చేశారు.

ఎంతయినా తల్లినిగదా! వాడి దగ్గరగా వెళితే "అమ్మా... అన్నం పెట్టు!" అంటాడేమోనని, గదిలోకి వెళ్ళాను. వాడు నన్ను చూసి ముఖం అటు తిప్పుకున్నాడు. నాకు నవ్వూ, కోపమూ వచ్చాయి. 'పెంకె వెధవా! వేలెడంత లేవు. ఇప్పటినుంచే నీకింత మంకు పట్టా?" అనుకుని మాటాడకుండా వంటింట్లోకి రాబోతున్న నాదృష్టి తెల్లని ముగ్గుల్లా ఉన్న గచ్చుమీది గీతల మీద పడింది. ఆ గచ్చు మీద మావాడు సుద్ద ముక్కతో ఇలా రాశాడు "అన్నానికి మరొక సారి పిలవండి వస్తాను" అని.

అదిచూసి నేను పరుగున వెళ్ళి మా అత్తగార్ని, శ్రీవార్ని పిలిచాను. వచ్చి చూద్దుంగదా — గదంతా వంకర టింకర అక్షరాలే! వాడు మళ్ళీ పిలవమని యిచ్చిన తాఖీదులే!

సరే! "కోఫ్తా" వాసన ధర్మమా అని మావాడారోజు అలకమాని భోం చేశాడు.

—శ్రీమతి రాధా బాలసుబ్రహ్మణ్యం.
(బోలారం)

పై వా ర మే

**జీవితమూ — నటనా**

పె ద్ద క థ

# అక్కో గుండు

బి. రత్నా విద్యాధర్



శ్రీమతి ప్రభామూర్తి

## ఇల్లాలికి ప్రత్యేకం

★ టమాటోలు రాత్రంతా, ఉప్పునీటిలోవేసి వుంచితే మరునాటికి తా జా గా వుంటాయి.

★ దోసెచేసి పప్పుడికోసం వెలుక్కునేబదులు, తేనెవేసుకుని తింటే చాలా బావుంటాయి.

★ వంకాయలు, బెండకాయలు ముదిరిపోకుండా వుండాలంటే వాటి ముచ్చికలు తీసివేస్తేసరి

★ కత్తిపీట పదునుపోతే, పుల్లిపాయరసం రాసి పుల్లిపాయ తరిగారంటే పదునుగా వుంటుంది.

★ కుక్కర్‌వాడగా లోపలంతా నల్లగావుంటుంది. ఆ నలుపు పోవాలంటే బంగాళదుంపలతోలు అల్లం రుబ్బి, నిమ్మకాయ ముక్కలుగా తరిగివేస్తే ఆ నల్లని డాగులు పోతాయి.

★ పట్టుచీరెల మీద నూనెపడితే కంగారు పడకండి. నూనె మరక మీద, టాల్కమ్ పౌడరుగాని విభూతి గానివేసి, అరగంట అయిన తరువాత దులిపి వేస్తే మరక కనపడదు.

★ వెండిసామాన్లు యినుపపెట్టెలోగానీ,ఇనుప బీరువాలోగానీ పెట్టటంవలన నల్లగా తయారవుతాయి. వాటిని విభూతితోతోమితే మిలమిలమెరుస్తాయి. లేదా బంగాళదుంప పుడకబెట్టిన నీళ్ళలో వేసినా మెరుస్తాయి.

★ రాళ్ళదిద్దులు నీరు దిగినట్లయితే, టాల్కమ్ పౌడరులోవేసి తుడుస్తే, మెరుస్తాయికొత్తవిలా.

★ బట్టలకి పురుగులుచేరకుండా పెట్టెఅడుగువ కాగితంక్రింద వేపాకువేస్తే పురుగులు చేరవు.

★ మునగాకు, బచ్చల, తోటకూర మొదలగు ఆకుకూరలు వాడిపోకుండా వుండాలంటే ఉప్పునీళ్ళలో కాడలు మునిగేటట్లు వుంచితే, మరుసటి రోజుకు కూడా తాజాగా వుంటాయి.

★ సాంబ్రాణి కడ్డీలు వెలిగించుకుని పెట్టెలు అవతల పారవేస్తాం. అవి చీరెల్రకింద పెడితే, మంచి వాసనవస్తాయి. పెట్టెలోకి పురుగులు చేరవు.

★ పాలుపొంగకుండా వుండాలంటే, గిన్నెఅంచులకు కొంచెం వెన్నరాస్తే పొంగవు.

---

సూర్యం కలిసి సినిమాకి వెళ్ళారు. కింద తరగతుల్లో హాలు కిటకిట లాడి పోతోంది గాని వీళ్ళ క్లాస్‌లో ఇరవై పుంజీలకి లోపుగానే ఉన్నారు జనం.

రామ సూర్యాలకి ముందు వరసలో రెండు కుర్చీల వతల నున్నటి గుండు తల ఆసామీ కూర్చున్నాడు. సినిమా యింకా మొదలు కాలేదు. రామారావుకి ఏంతోచడం లేదు.

"ఒరేయ్ సూర్యం నీకు చేతనైతే ఆ గుండుమీద ఒక్క టెంకిజెల్ల ఇచ్చుకో. ఐదురూపాయలు ప్రెజెంట్!" అన్నాడు కొంటె చూపుతో సూర్యాన్ని ఉసిగొలుపుతూ.

"ఐదురూపాయలు పోగొట్టుకుంటావ్రా రాముడూ! ఇదుగో క్షణంలో నీ కోరిక తీరుస్తా"నంటూ వెళ్లి గుండుమీద తపీమని చరిచి,

"ఇంకా గుండు చేయిస్తూనే ఉన్నావురా జోగినాధం ...? నన్నడిగితే నీ మొహంలా ఉందనుకో ఈ వెధవస్టైల్ ...! ఎప్పుడొచ్చావు పిఠాపురం నుంచి...? మా యింటికి రాలేదేం ? అందరూ క్షేమమేనా!" అంటూ వడవడ వాగేస్తున్నాడు.

గుండువాడు గతుక్కుమని తెల్లబోయి చూశాడు వెనక్కి తిరిగి బుర్ర తడుముకుంటూ. మరుక్షణం అతని మొహం కోపంతో ఎర్రబడింది.

"నాపేరు జోగినాధమూ కాదు. నేను పిఠాపురం నించీ రాలేదు. నువ్వెవరో నాకసలు తెలీదు." అన్నాడు తీక్షణంగా.

"ఏమిటీ ...? జోగినాధం కాదూ ...! అరరె ... పొరపాటైంది. క్షమించాలి. కాని ఎంతపోలిక మీకూ మావాడికీని! నా కళ్లని నేనే నమ్మలేకపోతున్నానంటె నమ్మండి...!!" అంటూ తిరిగివచ్చి "ఒరేయ్ మన ఐదిల్లా పారెయ్" అని రామారావు దగ్గర్నించి ఐదు రూపాయలు వసూలు చేసుక్కూచున్నాడు.

సినిమా మొదలైన తర్వాత ఇరవై నిమిషాల్లోనే కరెంటు పోయింది. గాలీ వెలుతురూ కోసం తలుపులన్నీ తెరిచేశారు. రామారావు బద్ధకంగా ఆవలించాడు.

సూర్యంగాడు అతిసింపుల్‌గా ఐదురూపాయలూ లాగేశాడు. వాడికి శాస్తి చెయ్యడమెలాగా అని ఆలోచించాడు కాసేపు.

"ఒరేయ్ సూర్యం ! ఇంకోసారి టెంకిజెల్ల యిచ్చుకున్నావంటే నీకు మరో ఐదు ప్రెజెంటుకో...! చూస్కో నీ లక్ మరి...!" అని అన్నాడు కళ్లెగరేసి నవ్వుతూ.

"ఓరి దాందేవుందిరా సిద్ధంగా ఉంచు ఐదూను" అంటూ ముందుకెళ్లి తపీమని పించాడు గుండుమీద మళ్లీని.

"హోరి...! ఎంత నాటకమాడావురా ... జోగినాధాన్నే కానంటూనూ...! నన్నేబుట్టలో వేశావు గదరా గుండూ...! హ...!ఎంత పట్టి కొట్టించావురా నన్ను...! తస్స–"

"జోగినాధాన్ని కాను మొర్రో అంటె వినిపించుకోవే ...? మాట వినిపించుకోకుండా ఆదేరంధా...మరిని...ఒళ్లు మండిపోయేట్టు" అన్నాడు గుండువాడు సూర్యం మాటలని తుంచిపారేసి కోపంతో ఊగిపోతూ.

"అరె...! నిజంగానె...! జోగినాధం కానే కాదూ...! అరె! నన్ను చంపినా నమ్మలేకపోతున్నాను...! ఎంత అద్భుతం! ఎంత పోలిక...! నన్ను...క్షమించండి...!" అన్నాడు సూర్యం గుండువాణ్ణి అనుమానంగా చూస్తూ.

రామారావు రెండోసారి ఐదు రూపాయలు యిచ్చుకోవలసి వచ్చింది. సూర్యంగాడి సమయస్ఫూర్తిని మెచ్చుకోడం కంటె తనదగ్గర పదిరూపాయలు లాగినందుకు వాడికేదైన శాస్తి చేసితీరాలని పట్టుదల పెరగసాగింది. కాని యింతలో కరెంట్ రావడమూ ఆట వెంటనే మొదలవడంతో ఊరుకోవలసి వచ్చింది అప్పటికి.

ఇంటర్వెల్‌లో ఇద్దరూ బయటికివచ్చారు. గుండువాడు టీ తాగుతున్నాడు. వాణ్ణిచూడగానె రామారావు మరొకఛాన్సు తీసుకుని చూడాలనుకున్నాడు.

"ఒరేయ్. మరో ఐదు ప్రెజెంట్...! చూస్కోమరి! ఇప్పుడే వాడికి మరో జెల్లకాయి...!"

"ఓస్...! అదెంతపని...!" అంటూనే వెళ్లి టీ తాగుతున్నవాడి గుండుని తపీమనివేసి

"ఒరే జోగీ... నువ్వనుకొని హాల్లో ఎవడి బుర్రమీదనో ఇల్లానె అలవాటుకొద్దీ వేశా్రనా! ఐతే చీకాకైంది... బహు కోపించుకున్నాడు. క్షమాపణలు చెప్పుకోలేక చచ్చాననుకో... ఇంతకీ...!"

"కట్టు కట్టవయ్యా నీ సొద...! నాకు తిక్కరేగిందంటే ఈ టీగ్లాస్ నీ నెత్తిన పగలేస్తాను... ఏమనుకున్నావో...? హాల్లో ఎవడ్నో వేశానంటావేమిటి మతి లేకండగా...! నన్నే నువ్వు వేసింది...! నీ తాట వలుస్తాను నా జోలికొచ్చావంటే...'జోగి జోగి' అనుకుంటూ నా వెంట బడ్డావేమిటీ... దిక్కుమాలిన సంత...!"

"అయ్యో...! మిమ్మల్నేనా నేన్జరిచింది! ఎంత పొరపాటు... ఎంత అపరాధం...! నన్ను క్షమించండి. హాల్లో కనుచీకట్లో సరిగ్గా గుర్తుపట్టలేక పోయాను. ఇక్కడ ఈ వెలు

# లక్ష్మిగుండు

గులో స్పష్టంగా...కొట్టొచ్చినట్టు జోగినాథం లానె కన్పిస్తున్నారు మీరు!'' అన్నాడు ఎంతో యిదై పోతున్న మొహం పెట్టి.

''వెలుగులో సుబ్బరంగ చూశావు కద...! ఇహనా జోలికి రాకు...! అయినా నీకు తెలిసిన జోగినాథం అనిపిస్తే మాత్రం అందుకోసం బుర్ర వాయించడ మెందుకూ...! అదేం పరసం...!యేరకమైన స్నేహం...! ఈ పాటికిహ దయచెయ్యి... !'' అన్నాడు వినుగ్గా సూర్యం మాటలని ఈసడించుకుంటూ తుంచేసి గుండువాడు.

సూర్యం మరో ఐదు సంపాదించేశాడు. రామారావు ఆశ్చర్యానికి అంతేలేదు...! ఎప్పటి కప్పుడు ఇన్ని తస్సాలు ఎలా తడుతున్నాయి వీడికి...! ఆ గుండువాడి మొహంచూస్తే యే కోశానా నెమ్మదైనవాడనిపించడమే లేదు. అయినా సద్దుకుంటున్నాడు వీడితో...! ఎన్ని మాట్లని సద్దుకుంటాడు...! దీని అంతు చూడాల్సిందే. పట్టుదల హెచ్చిపోయింది రామానికి.

''ఒరేయ్...! మరోటి...మరోఐదు...!'' అనేశాడు.

తాగిన టీకి డబ్బులిస్తున్న గుండువాడి బుర్రని మరోసారి 'ఠఫ్' మనిపించేశాడు సూర్యం.

''హోరి...! యిప్పటికర్థమైందిరా నీ కోపానిక్కారణం—! జోగినాథవని పిల్చానసే కదూ...అవును. నీకా పేరే నచ్చేది కాదు. కాని మీ వాళ్ళు పెట్టినపేరు మరి. కృష్ణమోహన్‌గా మార్పించేసుకున్నావన్నమాట చివరికి. అది గదూ నీకిష్టమైనపేరూ...! అయితే గెజెట్ నోటిఫికేషన్ కూడా అయిందన్న మాటేగా...! హోరి...! మట్టి బుర్రరా నాది ! యేరకం సరసం... యేరకం స్నేహం అని నువ్వు యిదై పోతూంటే తట్టనేలేదు నీ బాదేమిటోనూ ... మీ బామ్మ పోయిందన్న మాట. అందుకే మార్చేసుకున్నావు పేరు. బతికుంటె మార్చుకోనిచ్చేదంటావా...? చిన్నప్పటినుంచీ స్నేహితులం...! జోగీ అని పిల్చినందుకు కోపం తెచ్చుకుని నన్నెరగనంటం న్యాయమేనట్రా—''

గుండువాడు వొళ్ళెరగని కోపంతో ఊగిపోతున్నాడు. ఆవేశంవల్ల మాటలు రావడం లేదు నోటంట. ముక్కు పుటాలెగరేస్తున్నాడు. పెదవులదిరిపోతున్నాయి. మొహం కందగడ్డలా ఎరుపెక్కి పోయింది. ''ఎవడ్రా... నువ్వు ...! నీ మొహం బోర్లేసి యాడ్చ...! చంపుకుతినేస్తావేమిటి నన్ను ... ! జోగినాథవైంది...! ఇప్పుడు కృష్ణమోహనని మార్చుకున్నానంటావు ... ? తుంటరి వెధవకాన... చీరుస్తా నిన్ను ... !'' ఎగస్వాస దిగశ్వాసలతో అయాసపడి పోతున్నాడు, గుండువాడు గట్టిగా అరుస్తూ.

జనం పోగయ్యారు, ఆ కేకలకి ''యేమి టేమి''టంటూను.

''అబ్బే, యేవీలేదు. మా జోగినాథానికి కోపమొస్తే వొళ్ళెరగడు. వేళాకోళానికి జోగీ, జోగీ అని పిలిచి గుండుమీద చిటికె వేసినందుకు తిక్కరేగింది వాడికి. తప్పునాదే. మావాడి సంగతెరిసుండీ నేనే ఓవర్ డూ చేశాను, సినిమా చూస్తున్న హుషార్‌లో. అయిందేదో ఐంది నాతప్పు క్షమించమని యింతమందిలో అడుగుతున్నాను గదురా ...! ఇంకా నీ కోపం తగ్గకపోతే నన్ను ఒకటిచ్చుకో గాని ఇంత మంది మధ్య అల్లరెందుకూ ... పద ... పోయి కూచుందాం...!'' సూర్యం దిగాలుపడి పోయిన మొహంతో, బతిమాలుతూ గుండువాడి చెయ్యి పట్టుకోబోయాడు.

''ఛీ ... ! దూరంగా పో ...! నాదగ్గిరకి రాకు. నాపేరసలు జోగినాథం కాదు. ఎవరయ్యా పెద్దమనుషులు ... ! వీడెవరో నేనసలెరగను. అయినా జోగినాథం జోగినాథమంటూ నావెంటపడి నా బుర్ర పాడించేస్తున్నాడు దొంగ వె గుండువాడు జీరపోయిన అరుస్తూ.

జనానికి వీళ్ల తగా ట్రెంస్ట నచ్చగిల్లి పోయింది. వెళ్లి ఉన్న వాళ్లలో ఒకడు ''యేంగాకనుపోతే, ఎరక్కపోతే, ఎందుకు రామకీర్తనకి ఒప్పుకున్నావు యిప్పటి దాకాను... ? యే తగూలాడుకున్న అరవకోడ వెందుకు స్నేహితులై యుండీని ... ! చూడబోతె ఇద్దరూ చదూకున్నవాళ్లు... ! ఒహళ్ళు చెప్పాలా మీకు ? '' అనేసి జారుకున్నాడు.

గుండువాడికి మతిపోయింది ... ! జుట్టుంటే పీక్కునేవాడే ! లేదుమరి. ఏదో తిడుతున్నాడు. జీరబోయిన గొంతుతో. సూర్యం లోపలికి పదమని చేతులు పట్టుకు బతిమాలుతున్నాడు. చివరికి గుండువాడు విదిలించేసుకుని వెళ్లి తన పాతసీటు వొదిలేసి పెడగా గేటుదగ్గిరసాకూచున్నాడు ధుమధుమలాడిపోతూ.


సూర్యం జేబురుమాలుతో మొహం తుడుచుకుంటూ రామం పక్కన చతికిలబడ్డాడు. హాల్లో రికార్డులు మోతెత్తిపోతున్నాయి. ఇంకా ఆట మొదలెట్టలేదు.

''సూర్యం...! మళ్లీ కొట్టగల ధైర్యం ఉందిరా నీకు...?'' అడిగాడు రామం ఆశ్చర్యపడుతూ

''సందేహ మెందుకురా నీకు? మరో ఐదు నాలుస్తానంటే తగిలించేస్తాను.ఏమంటావు?''

కుతూహలమూ, పట్టుదలా ప్రోత్సహించగా రామం ''సరే'' అనేశాడు. సూర్యం లేచి

(10వ పేజీ చూడండి)



## లక్ష్మి గుండు

ఉత్సాహంగా ముందుకడుగేశాడు. గుండువాడు చటుక్కున వెనక్కి తిరిగి, సూర్యం తన వైపుకి రావడం చూశాడు. ఇక ఆలోచనకి వ్యవధి లేదు వాడికి. గభీమని లేచినుంచుని బయటికి పరుగెత్తున్నాడు. సూర్యం చెకచెక అందుకోడానికి ప్రయత్నించాడు కూడాను. సూర్యం తొందర గ్రహించిన గుండువాడి కాళ్లలో వేగం ఎక్కువకాగా ఇంచుమించుగా చీకట్లోకి పరిగెత్తి పారిపోయాడు. సూర్యం హతాశుడై తిరిగి వచ్చేశాడు.

"జారిపోయాడ్రా రామం...!"అన్నాడు విచారంగా.

గుండువాడి పరుగును చూసిన రామారావు ఆపుకోలేక నవ్వేశాడు.

"వాడి బుర్రవాయించేస్తుంటే ఎంత సేపని భరిస్తాడు...! పారిపోయాడు మరి...! ఐనా నీకు విచార మెందుకూ...! అయినకాడికి వాణ్ణి వాయిస్తివి ... నాదగ్గర యిరవై కాజేస్తివి...!

"లక్ష్మిగుండురా వాడిది. 'ఠప్' మన్నప్పుడల్లా ... రూపాయలు రాలాయి. మనకీ వున్నాయి ... బుర్రలు వెంట్రుకలతోసహా. అయినా రాలవు మనకి. పైగా రాల్చిన వాడికి మనం దబ్బిచ్చుకోవాలి. అలాంటిలక్ష్మి గుండు చేజారి పోయిందని నా విచారం."

"నేర్చుకు పోయావులేరా వెధవకాన. నీకు లక్ష్మి గుండే...! మరి నాకో...? ఇరవై పోయాయి వాడివల్ల. లక్ష్మిగుండుట...లక్ష్మి గుండు...!" అన్నాను ఈసడింపుగా.




# డాక్టర్ సలహాలు

—డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

**వి. ఎస్. అనకాపల్లి.**

**మా** పాపకు 8 నెలలు నిండినవి. శరీరములో ఏవిధమయినమార్పురాలేదు.పుట్టినప్పుడు ఏ విధంగా ఉందో అట్లాగే ఉంది. ఇప్పుడు అమూల్ స్ప్రే ఇస్తున్నాము. దీనిబదులు ఏమి ఇవ్వాలో తెలియ చేయండి.

పిల్లల శరీరములో మార్పులు కలుగకపోవటానికి సరి అయిన పోషణ, ఆహార విధానము మొదలగు వాని పై ఉంటుంది. ఉదా: పాప ఆహారము వయసు బట్టి కాక బరువునిపట్టి ఇవ్వవలసి ఉంటుంది. ఈ విధంగా డాక్టర్ల సలహా ప్రకారము ఇస్తే పాప ఆరోగ్యంగా పుష్టిగా పెరగటానికి సహాయపడతాయి.

ఇవిగాక, పుట్టుకతోనే వచ్చే కొన్ని రోగాలు, ప్రైమరీ కాంప్లెక్స్, కడుపులో క్రిములుఉండటం బరువు పెరగక పోవటానికి కొన్ని ఇతర కారణాలు. వీటిని వైద్యులు పరీక్ష చేసి నిర్ణయించవలసి ఉంటుంది.

**సి. ఎస్. సి. ఆర్. మద్రాసు–85.**

మా వారి వయస్సు 40 సం. లు. మాకు ముగ్గురు పిల్లలు. మావారు 6 నెలల క్రితం వేసక్టమీ చేయించుకొన్నారు. ఇది వరకటిలా తృప్తి కలగటం లేదు. డాక్టర్లు సెక్‌సెక్స్ మాత్రలు వాడమని చెప్పారు. వాడినా ఫలితం లేదు. రివర్స్ ఆపరేషను చేయించుకొంటే ఫలితం ఉంటుందంటారా?

ఆపరేషన్ చేయించుకున్న తర్వాత కొద్ది రోజులు లేక నెలలు అలాగే ఉండటంలో తప్పులేదు. అయినా 40 సం. లు వచ్చిన తర్వాత సాధారణంగానే మునుపటి శక్తి తగ్గటం సహజం. తొందరపడి 'రీకెనలైజేషన్' చేయించుకోవలసిన అవసరం లేదు. 1 సం. ఆగి తర్వాత తిరిగి ఆలోచించండి.

**జి. ఆర్. అమలాపురం.**

నాకు ఇద్దరు పిల్లలు. 6 సం. ల ముందు ఆపరేషను చేయించుకొన్నాను. (వేసక్టమీ). తరువాత ఇద్దరు పిల్లలు అకస్మాత్తుగా చనిపోయినారు. తిరిగి పిల్లలు పుట్టుటకు ఏదైనా మార్గము చూపుతారని ఆశిస్తున్నాను.

ఇది నిజమైతే, రీకెనలైజేషన్ ఆపరేషన్ కొన్ని వైద్య కేంద్రాలలో చేస్తారు. ఇలా చేయటం వల్ల తిరిగి పిల్లలు పుట్టే అవకాశం వున్నది. అయినా ఆపరేషన్ చేసుకున్న తర్వాత, పిల్లలు అకస్మాత్తుగా చనిపోవటం చాలా విచారింప వలసిన విషయం. సరి అయిన వైద్య సదుపాయం సకాలంలో అందజేస్తే ఇంతబాధ తప్పేది కదా!

**ఎస్. ఆర్. హైద్రాబాదు.**

చంకలో 'ఏక్సిలరీగ్లాండ్స్' ఎందువలన వస్తుంది. ఇది ఎక్కువ రోజులు ఉండుటవలన ఏదైనా ఇతర రోగములు రావటానికి అవకాశం ఉందా . . .

మానవులలో నెత్తురులో సమానమయిన 'లింఫ్' అనే ద్రవమును తీసుకు వెళ్లే నాళములు కొన్ని ప్రదేశములలోని లింఫ్‌గ్రంథులలో అంతమవుతాయి. అక్కడినుండి వేరే నాళముల ద్వారా, ఇతర లింఫ్ గ్రంథులకు అక్కడనుండి ఒక గొట్టముద్వారా రక్తములో కలవటం జరుగుతుంది. వీటిని మన మురుగు కాలువలతో పోల్చవచ్చును. శరీరంలో క్రిములు చేరినప్పుడు వాటిని ఈ గ్రంథులు పడిగట్టి వేస్తాయి. ఈ క్రిములు ఎక్కువగా వీటిలో చేరటం వల్ల, ఇవి వాయటం జరుగుతుంది. ఏక్సిలరీ గ్రంథులు వాయటం— చేతులు, జబ్బలు మొదలగు వాటిలో సూక్ష్మ క్రిములు చేరినప్పుడు వాస్తాయి.

**కె. ఆర్. ఆర్. అనంతపురం.**

నాకు చిన్నప్పటి నుంచి చెవులో చీము వస్తున్నది. ఎన్ని మందులు వాడినను తగ్గలేదు. మందులు వాడినప్పుడు 15 రోజుల పాటు లేకుండా ఉండి మళ్లీ వస్తున్నది.

* చెవులలోనుంచి చీము చాలా రోజులుగా రావటాన్ని క్రానిక్ సప్యురేటివ్ ఆటైటిస్ మీడియా అంటారు. చెవులలోని మధ్య భాగములో చీము చేరటంవల్ల ఇలా జరుగుతుంది. ఎక్కువ రోజులుగా ఉన్నప్పుడు చెవుల వెనుక భాగంలోని మాస్టాయిడ్ అనే ఎముకకు ఈ చీము విస్తరించి నిరంతరంగా చీము కారటం జరుగవచ్చును.

చీమును పరీక్ష చేసి, యాంటీబయాటిక్ సెన్సిటివిటీ చెస్తు తర్వాత ఈ మందులు వాడితే తిరిగిరావడానికి అవకాశం తక్కువ. చెవులలో మాత్రమేగాక, మాత్రల ద్వారా లేక ఇంజక్షన్‌ల ద్వారా కూడా యాంటిబయాటిక్‌లను వాడటం అవసరం.